

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జొన్నవాడ కామాక్షితాయి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు సేవా కమీటి ఏర్పాటు



**బుచ్చి ఏఫ్రిల్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ క్షేత్రంలోని శ్రీ కామాక్షితాయి అమ్మవారి ఆలయా నికి నూతన సేవా కమీటిని ఏర్పాటు చేస్తు రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాను న్న అమ్మవారి వార్షిక బ్రహ్మోత్స వాల నేపద్యంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సేవాకమీటిని ఏర్పాటు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా ఈమేరకు కమీటిని ఏర్పాటు చేస్తు ఆదే శాలు ఇచ్చారు. శ్రీకామాక్షితాయి సేవా కమీటిలో తిరువూరు అశోక్‌రెడ్డి, కనపర్తి నాగేంద్ర, నక్కల శివకృష్ణ, తిరువాయిపాటి నందకుమార్, ముంగర సుధాకర్, శశిశేఖర్ శర్మ (అర్చక) పాలూరు చాముండే శ్వరీ,కొల్లపూడి శారద, పెన్నత్తూరు సుమలత, గంద్రకోట రమాదేవి, జొన్నలగడ్డ వరలక్ష్మి, ఇమ్మిడిశెట్టి సౌజన్యలక్ష్మి,లను ఏర్పాటుచేశారు.వీరు మే 17 నుండి 27 వరకు జరగనున్న అమ్మవారి వార్షిక బ్రహ్మో త్స వాలలో సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా సేవా కమీటి సభ్యులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఈ కమీటి సభ్యులతో ఎమ్మెల్యే భేటి కానున్నారు.

## ముఖ్యమంత్రి ఆత్మకూరు పర్యటన ఖరారు



**ఆత్మకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మే1వ తేదీన ఆత్మకూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన అధికారికంగా ఖరారైందని జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఆత్మకూరులోని బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ఉదయం 11.30గంటలకు చేరుకుం టారని అక్కడ ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు,అధికారులు స్వాగతం పలుకుతారని, అనంతరం 11,50కి నెల్లూరుపాళెంకు చేరుకొని ఎన్‌టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, 12.10 నుండి 12.30వరకు నెల్లూరుపాళెం గ్రామంలోని బిల్డింగ్ వర్కర్స్‌తో ముఖా ముఖి మాట్లాడతారన్నారు. అనంతరం 12.35కి నారంపేట ఎపిఐఐసికి చేరుకొని ఎంఎస్‌ఎంఇ పార్క్‌ను ప్రారంభిస్తారని, 1.30నుండి 3గంటల వరకు ప్రజావేదికలో స్థానికులతో ముఖాముఖిలో పాల్గొంటారన్నారు. అనంతరం 3.05కు టిడ్కో గ్రౌండ్ చేరుకొని 4.35వరకు పార్టీ క్యాడర్‌తో మాట్లాడ తారని అనంతరం 4.40కి హెలిప్యాడఖ/ చేరుకుంటారని, 5.45కు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని వారు తెలిపారు.

## టిడ్కో గృహాల రుణాల మంజూరు ను వేగవంతం చేయండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వెంకటేశ్వరపురం అల్లిపురం అక్కచెరువుపాడు కల్లూరుపల్లి లే అవుట్లలో టిడ్కో గృహాలకు సంబంధించిన లబ్ధిదారుల బ్యాంకు రుణాల ప్రక్రియను సులభతరం చేయాలని, వారి కుటుంబ సభ్యులలో మంచి సిబిల్ స్కోర్ ఉన్న వారిని కూడా జాయింట్ చేస్తూ రుణాలు మంజూరు చేసి, గృహాలను కేటాయించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. టిడ్కో గృహాల కేటాయింపు పై టిడ్కో విభాగం అధికారులు, మెప్మా విభాగం, బ్యాంకుల ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కమిషనర్ నందన్ మాట్లాడుతూ 365 ఎస్ఎఫ్‌టి 430 ఎస్ఎఫ్‌టి ఇండ్ల ప్లాట్ల లోన్ల మంజూరుకు మెప్మా విభాగానికి పలు సూచనలు జారీ చేశారు. జూన్ నెల 12వ తేదీ నాటికి పెండింగ్‌లో ఉన్నలోన్లు అన్నిటిని క్లియర్ చేసి, లబ్ధిదారులకు గృహాలను అందజేయాలని ఆదేశిం చారు. బ్యాంకు లోన్ కు అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును బ్యాంకర్లు సులభతరం చేయాలని సూచించారు. రుణాల మంజూరులో తలెత్తే వివిధ సందేహాలను నివృత్తి చేసి లోన్ అందేందుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయే వరకు లబ్ధిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిడ్కో ఎస్.ఈ. మహేష్, డీ .ఈ.ఈ. పార్థసారథి, డి.సి.ఓ రామ సుబ్బారావు, నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగ సిబ్బంది, మెప్మా విభాగం సి.ఎమ్.ఎమ్, సి.ఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ని సత్కరించిన జిల్లా జనసేన నేతలు



**నెల్లూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త–విద్య :** జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ హరిప్రసా ద్‌ను మంగళవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాయంలో జిల్లా పార్టీ నేతలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భగా నేతలు ఎమ్మెల్సీని శాలు వాకప్పి, ప్రత్యేక బహుమతితో సత కరించారు. ఈ సందర ్భంగా జిల్లా నేతలు మాట్లాడుతు ఉగ్రదా డిలో మరణించిన బారతీయులకు నివాళికార్యక్రమంలో పాల్గొనేందుకు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు కేంద్ర కార్యాలయానికి రావటం జరిగిందన్నారు. ఈ దాడిలో తమ పార్టీ క్రియాశీలక నాయకులు కావలికి చెందిన మధుసూదన్ మరణించటం విచారకరమని, వారికి ప్రమాదభీమాతో వచ్చే రూ.5లక్షలతో పని లేకుండా పార్టీ నుండి రూ.50లక్షలను అందించటం జరుగుతుందని పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటిం చటం పార్టీ నాయకులు, కార్యకర్తలపై అధినేతకు ఉన్న బాధ్యతలను గుర్తుచేస్తుందన్నారు. కార్యకర్తలకు అధినేత ఎల్లపుడు అండగాఉండారు అనడానికి ఈ సంఘటనే ప్రత క్ష్య నిదర్శనమన్నారు. అలాగే ప్రభుత్వం నుండి కూడా ఆర్థికసాయం అందేలా చేసేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, జిల్లాప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, జిల్లాకార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్,కృష్ణారెడ్డి,ఏటూరి రవికు మార్,నాయకులు ప్రసాద్,రిషికేష్ యాదవ్, మురళీరెడ్డి, వెంకటసుబయ్య, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి మండలంలో వ్యక్తి దారుణ హత్య
### రాజకీయ పాత కక్షలే కారణం



**బుచ్చి ఏఫ్రిల్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నాగయగుంట గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు పోలినాయుడు చెరువు గ్రామానికి చెందిన పెద్ద రఫీని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కర్రలతో, కత్తులతో విచక్షణా రహితంగా కొట్టారు. విషయాన్ని గమనించిన స్దానికులు గాయపడిన వ్యక్తిని బుచ్చి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో గ్రామంలో విషాధ చాయలు అలముకున్నాయి. దాడి సమయంలో అడ్డొచ్చిన మరో ఇద్దరిపై కూడా పెట్రోల్‌పోసి భయభ్రాంతులకు గురి చేశారని స్దానికులు తెలిపారు. ఈ హత్యకు రాజకీయంగా పాత కక్షలే కారణమని బంధువులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న సిఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఐ సంతోష్‌రెడ్డి సంఘటనా స్దలానికి వెళ్ళి వ ం ృ తే దే వ ా ే ని న పరిశీలించారు. విషయం తెలుసుకున్న డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసులు మృతదేహాన్ని పరిశీలించి ఈ సంఘటనపైన సిఐ శ్రీ ని వా స ం లు ం రె డ్డి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## నేడు జడ్పీలో సాధారణ సర్వసభ్య సమావేశం

**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము సమావేశ మందిరము నందు నిర్వహించుటకు ఏర్పాటు నేడు ఉదయం 10.30 నిమిషాలకు చేస్తున్నటు జడ్పీ సీ ఈ ఓ విద్య రమ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ,జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ 2024 – 25 సవరణ బడ్జెట్, 2025 – 26 సంవత్సరపు అంచనా బడ్జెట్, ఇతర అధికారిక వ్యవహారములు జరుగుతుంది.

## సిఎం పర్యటనకు ముందస్తు భద్రతా పరిశీలన



**ఆత్మకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: ఆత్మకూరులో** మే1న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న సందర్భంగా మంగళవారం ముందస్తు భద్రత, సమన్వయంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌లు ఏర్పాట్లు పరిశీలించారు. స్థానిక బిసి గురుకుల పాఠశాల వద్ద హెలిప్యాడ్, పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాట్లు, నారంపేట ఎంఎస్ఎంఇ పార్క్‌వద్ద పైలాన్ ఆవిష్కరణ ఏర్పాట్లు , ప్రజావేదిక బహిరంగ సభ వద్ద ఏర్పాట్లను వారు పరిశీలించారు. భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వారు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి నెల్లూరుపాళెం గిరిజన కాలనీ వద్ద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నందున అక్కడ కూడా వారు పరిశీలించారు. నెల్లూరుపాళెం సమీపంలో నిర్మాణంలో ఉన్న కళ్యాణమండపం వద్ద భవన నిర్మాణ కార్మికులతో సిఎం మాట్లాడనున్నందున అక్కడ కూడా అధికారులు పరిశీలించారు. సిఎం పర్యటించే ప్రదేశాల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో అధికారిని పర్యవేక్షణాధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆనంద్ బాధ్యతలు అప్పగించారు. సిఎం పర్యటనా ప్రాంతాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ దిశ, నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ భూమిరెడ్డి పావని, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్, పరిశ్రమల శాఖ జిఎం మారుతీప్రసాద్, ఆర్అండ్‌బి ఎస్ఇ గంగాధర్, విద్యుత్ శాఖ ఎస్ఇ విజయన్,స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితే ప్రభుత్వ లక్ష్యం – ఎమ్మెల్యే



**కందుకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** మహిళా సాధికారితే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన కందుకూరు పట్టణంలోని టీఆర్ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈ డబ్ల్యుఎస్‌కార్పొరేషన్ వారి సహకారంతో కందుకూరు పట్టణ , మండల మహిళల కొరకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు కుట్టు శిక్షణలో నైపుణ్యంపొంది ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. మహిళలు కేవలం భర్త సంపాదనపైనే ఆధారపడకుండా టైలరింగ్ నేర్చుకుని తద్వారా వచ్చే సంపాదనతో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, మహిళలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కందుకూరు పట్టణ మండల మహిళలకు ఉచిత టైలరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమని ప్రతి మహిళ టైలరింగ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టైలరింగ్ నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పించి 90 రోజుల తర్వాత ఉచితంగా కుట్టుమిషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, బీజేపీ పార్టీ నాయకులు ఘట్టమనేని హరిబాబు, పార్టీ నాయకులు ఉప్పుటూ రి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, వడ్డేళ్ల రవిచంద్ర, ముచ్చు శ్రీను, మహర్షి శ్రీను, అత్తంటి శ్రీహరినాయుడు, గడ్డం మాలకొండయ్య, పొడపాటి మహేష్, చుండూరి శ్రీను, పువ్వాడి కోటయ్య, భవనాసి వెంకటేశ్వర్లు, షేక్ నాగూర్, గుర్రం మధు, కళ్యాణ్, మహిళా నాయకులు కల్లూరు శైలజ, ఆదెమ్మ, కంసాని మయూరి, ఎస్తేరమ్మ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాల అధ్యక్షుల సమావేశంలో పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** నేడు గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లాల అధ్యక్షులు సమావేశం జరిగింది. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా నుంచి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి జిల్లాల అధ్యక్షులతో మాట్లాడి ఆయా జిల్లాల్లో ప్రజల ఇబ్బందులను, రాజకీయ పరిస్థితులను, పార్టీ స్థితిగతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాల అధ్యక్షులకు సూచించారు. అలాగే ప్రతి విషయంలో ప్రజలకు అండగా నిలబడి త్వరితగతిన నిర్ణయాలు తీసుకొని ప్రజా సమస్యల పై ముందుండి పోరాటం చేయాలని సూచించారు. జిల్లాలో పార్టీ అధ్యక్షులే కీలకమని, పార్టీని గ్రామస్థాయి వరకు బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. జిల్లాల్లో పార్టీ గెలుపు బాధ్యత కూడా జిల్లా అధ్యక్షులదే అన్నారు. పార్టీకి సంబంధించిన అన్ని కమిటీలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలన్నారు. త్వరలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, చేపట్టి కార్యకర్తలకు మెరుగైన భీమా వర్తించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

## చెత్త సేకరణ వృత్తిదారుల మెరుగైన జీవనానికై చర్యలు
### కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, అట్టలు, ఇతర నిరుపయోగ వస్తువులను సేకరించి, మార్కెట్లో విక్రయించి జీవనం సాగించే వృత్తిదారులను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ నందన్ తెలియజేశారు. మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ను కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో మంగళవారం నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించి కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నమస్తే పథకం ద్వారా గతంలో 93 మంది భూగర్భ డ్రైన్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు ఐదు లక్షల విలువైన ఉచిత వైద్య సేవలు పొందే ఆయుష్మాన్ కార్డులను, స్వచ్ఛత ఉద్యమి యోజన ద్వారా లోన్లు కూడా అందించామని తెలిపారు.ప్రస్తుతం నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య ఇంచార్జ్ గా, శానిటేషన్ సూపర్ వైజర్ నరసింహా రావు నోడల్ అధికారిగా,30 మంది వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శుల బృందం, అలాగే నవజీవన ఆర్గనైజేషన్ రిసోర్స్ ఆర్గనైజేషన్ ఆఫీసర్ సహదేవయ్య వారి బృంద సభ్యులు 50 మంది నగర కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణ వృత్తిదారులను యాప్ ద్వారా గుర్తించి సర్వేలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సచివాలయాల పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి విక్రయించుకునే వారి వివరాలను యాప్ ద్వారా నమోదు చేయించి, ఆ వృత్తిలో కొనసాగుతున్న వారందరితో నగరపాలక సంస్థ కార్యాలయం తో పాటు వివిధ డివిజన్లలో శిబిరాలను ఏర్పాటు చేసి ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నామని వివరించారు. ఎక్కువ సంఖ్యలో వ్యర్థాలను సేకరించే వారికి ఉచిత వాహనాలను అందించి వారి కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సేవలు అందించేలా ఆయుష్మాన్ కార్డులను అందజేస్తామని తెలిపారు. నిరుపేద ప్రజల జీవన భద్రతను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరూ కృషి చేయాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్ సాయి కృష్ణ, నవజీవన్ ఆర్గనైజేషన్ ఆర్.ఓ. సహదేవయ్య శానిటేషన్ సూపర్వైజర్ నరసింహారావు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రీసర్వేలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదు



**నెల్లూరు కలెక్టరేట్,ఏప్రిల్29, ప్రభాతవార్త** మంగళవారం కలెక్టర్ కార్యాల యంలోని తిక్కన ప్రాంగణంలో రీసర్వే విషయమై నెల్లూరు జిల్లా నెల్లూరు డివిజన్ నందు రెవిన్యూ డివిజి నల్ అధికారి, నాగా సంతోష్ అనూష అధ్యక్షతన రీసర్వే వర్క్ షాపు రివ్యూ మీటింగ్ జరపడమైనది. రీసర్వే గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవిన్యూఅధికారులు, మండల సర్వేయర్లు, రీసర్వే ఉప తహశీలా ర్లు,తహశీల్దార్లు చేయవలసిన విధివిధానాలు, నాణ్యత తప్ప కుం డా రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చేయవల సినదిగా తెలియజేశారు. స్టేడెడ్ ఆపరేటింగ్ ప్రొసిజర్, మొబైల్ అప్లికేషన్ గురించి ప్రెసెంటేషన్ చేయడం జరిగినది. ప్రభుత్వము నుండి వచ్చిన టైమ్ లైన్స్, ఎస్ఓపి ప్రకారం సర్వే నిర్వ హించి పైలెట్ గ్రామములు, రెండవ ఫేస్ గ్రామములు పూర్తి చేయవలసి నదని తెలియ జేస్తూ ఈ కార్యక్రమము రెవిన్యూ డివిజి నల్ అధికారి, నాగసంతోష్ అనూష ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేర ఫ ఖ రా మ రా జు, డి ప్యూ టీ ఇన్స్పెక్టర్స్, తహశీల్దార్లు, రీసర్వేఉప తహశీల్దార్లు, మం డల సర్వేయర్లు, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## సర్వేపల్లి శాసనసభ్యులుని మర్యాదపూర్వకంగా కలిసిన మెట్టుకూరి



**రాపూరు, ఏప్రిల్29, ప్రభాతవార్త** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహా న్ రెడ్డిని మ ర్యా ద పూ ర్వ కంగా కలిసిన నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకు (DCCB) అధ్యక్షులుగా నియమితులైన మెట్టుకూరి ధనుంజయరెడ్డి మెట్టుకూరికి శుభాకాంక్షలు తెలియ జేసిన సోమిరెడ్డి

## 17 పంచాయతీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



**ఉదయగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని 17 పంచాయతీ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా చలివేంద్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీఓ షేక్ కరిముల్లా ఆదే శించారు. ఉదయగిరి, శకునాలపల్లి, గండిపాలెం మినహా మిగతా పంచాయతీ కేంద్రాల్లో పంచాయతీ కార్యద ర్శులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో పాటు పన్నులు వసూళ్లు, నూరుశాతం లక్ష్యాలను సాధించాలన్నారు.

## రిలే నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింపు



**ఉదయగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఆర్టీసీలో కార్మికుల సమస్యల పరిష్కా రానికి నేషనల్ మంజుల యూనియన్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఉదయగిరి డిపో ఎదుట రిలే నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన కార్యక్రమాలు నాలుగో దశకు చేరాయి అన్నారు. ఒకటి బై 19 సరుకులను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ డాక్టర్లు ఇచ్చిన సిక్కులు లివులకు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్యారేజ్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని నాలుగు సంవత్సరాల నుండి పట్టించుకోని ప్రభుత్వం అలాగే ప్రమోషన్ ఇవ్వాలని మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులను మంజూరు చేయాలని ఆర్టీసీ పాత వైద్య విధానాన్ని అమలు పరచాలని విద్యుత్ బస్సులను ప్రభుత్వం లేదా సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని విశ్రాంత ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బసులో ఉచిత ప్రయాణం అనుసరించాలని నైట్ అవుట్ అలవెన్సులు 150 నుంచి 400 ల వరకు పెంచాలని తదితర డిమాండ్లతో నిరాహార దీక్ష కొనసాగింపు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ అధ్యక్షులు రియాజ్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. జోనల్ ప్రచార కార్యదర్శి సలాం ఆధ్వర్యంలో దీక్ష కొనసాగింది. ఈ కార్యక్రమంలో బి.నాగరాజు, డిపో ట్రెజరర్ మునీర్, డిపో జాయింట్ సెక్రెటరీ సూర్య నారాయణ, సభ్యులు ఎంఎస్ రావు, ఎస్బిది ఆరీఫ్, జి.శ్రీనివాసులు, డీఎస్ రావు, ఎస్ఎండీ భాష, ఎమ్మెస్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశం



**ఉదయగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే రికార్డులు సక్రమంగా ఉండాలని ఉదయగిరి ఐసీడీఎస్ సీడీపీఓ వి.సునీత తెలిపారు. మంగళవారం ఉదయగిరిలోని స్త్రీ శక్తి భవన్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాలు సమయపాలన పాటించి లబ్ధిదారులకు సకాలంలో ప్రభుత్వం ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. వేసవికాలం దృష్ట్యా చిన్నారులు, గర్భవతులు, వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు



**ఉదయగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలో పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగ తులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ-1 షేక్ మస్తాన్ వలి తెలిపారు. మండలంలోని ఉదయగిరి, గడ్డంవారిపల్లి, గండిపాలెం, బిజ్జంపల్లి క్లస్టర్ కేంద్రాలలో విద్యార్థులు త్వరలో జరగబోయే సప్లిమెంటరీ పరీక్షల వరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ప్రధానంగా గణితం, సైన్సులపై శిక్షణ ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జామాయిల్ తోటలో మంటలు



**ఉలవపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** ఉలవపాడులోని ఎంపీడీఓ కార్యాలయం వెనుక వైపున ఉన్న జామాయిల్ తోటల్లో మంగళ వారం మంటలు చెలరేగాయి. కందుకూరు అగ్ని మాపక కేంద్రం అధికారి బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు. ఎస్ఎఫ్ఓ వివరాల మేరకు ఉలవపాడుకు చెందిన జి.రామయ్య అనే రైతుకు చెందిన సుమారు 1.80 సెంట్ల జామాయిల్ తోటలో మంటలు చెలరేగడంతో సుమారు రూ.1,50,000 నష్టం జరిగి ఉండవచ్చని తెలిపారు. ఆకతాయిలు పొగతాగడం వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎల్ఎఫ్ రామకృష్ణ, బీఓపీబీ రమేష్‌బాబు, ఎఫ్ఎంలు శ్రీనివాసులు, ఆర్.సురేష్ పాల్గొన్నారు.

## డోలా పురుషోత్తం పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి



బిట్రగుంట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయ తీలోని రిటైర్డ్ టెలికాం ఉద్యోగి డోలా పురుషోత్తం సోమవారం అనారోగ్య కారణంగా మృతి చెందడంతో ఆయన సమీప బంధువు రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయాల శాఖ మంత్రి డోలా బాల వీరేంజనేయస్వామి సోమవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి పురుషోత్తం మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మే ఒకటి నుండి బిట్రగుంట లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ పునరుద్ధరణ

**బిట్రగుంట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్లో టికెట్ బుకింగ్ రిజర్వేషన్ కౌంటర్ ను మే ఒకటవ తేదీ నుండి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.ఇందుకు సంబంధించిన పనివేళలు కూడా వారు తెలియజేసారు. సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 8 గంటల నుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 నుండి 8 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు.ఆదివారం తోపాటు దీపావళి, రంజాన్, క్రిస్టమస్ వంటి సెలవు దినాలలో ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు పనిచేయడం జరుగుతుంది అని ప్రయాణికులు గమనించి ఈ సౌకర్యం ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## సీనియర్ ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ ఐవీఏ కాంతారావుని ఘనంగా సత్కరించిన ఎల్ఐసీ లియాఫి ఏజెంట్లు



**కందుకూరు, ఏప్రిల్ 29, ప్రభా తవార్త** కందుకూరు ఎల్ఐసీ లి యాఫి ఏజెంట్లు కందుకూరు బ్రాం చ్ ప్రెసిడెంట్ అబ్బూరి వెంకటే శ్వర్లు, ట్రెజరర్ రవ్వా శ్రీనివాసులు, ఏజెంట్ మిత్రుల ఆధ్వర్యంలో ఐవీ ఏ కాంతారావు మంగళవారం స్థానిక ఎల్ఐసీ బ్రాంచ్‌లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌గా పని చేసి పదోన్నతిపై చీఫ్ మేనేజర్‌గా కర్నూలు బ్రాంచ్‌కు బదిలీ అయిన సందర్భంగా కందు కూరు బ్రాంచ్ ఎల్ఐసీ లియాఫి ఏజెంట్లు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ 37 సంవత్సరాల సర్వీసులో 27 సంవత్సరాలు జోన్‌లోని అతి పెద్ద బ్రాంచ్ అయిన కందుకూ రులో ఆత్మీయ ఏజెంట్లు సిబ్బంది అందరితో కలిసి పని చేసే అదృష్టం నాకు కలిగినందుకు చాలా ధన్యుడన న్నారు. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఏజెంట్ మిత్రులకు కృతజ్ఞతలు, ఏజెంట్ మిత్రులందరిని మా కుటుంబంలో సభ్యులుగా భావించానని అన్నారు. మీరు మంచి వ్యాపారం చేస్తూ సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు. కాంతారావు మేనేజర్ అయినప్పటికి అం దరికి కుటుంబ సభ్యునిగా ప్రతి ఒక్క ఏజెంట్‌కి వ్యాపారంలో సూచనలతో పాటు సహాయసహకారాలు అం దించే వారిని పలువురువక్తలు కొనియాడారు.నూతన చీఫ్‌మేనేజర్ జనార్ధన్,లియాఫి, ఏజెంట్లు పాల్గొన్నారు.

## నేడు కార్యకర్తలకు అందుబాటులో వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా



**కందుకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ నేడు స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని కార్యాలయ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల కార్యకర్తలు, నాయకులు సాయంత్రం 4గంటల నుండి కలవచ్చని వారు తెలియజేశారు.

## గ్రామ దేవత పోలేరమ్మకు తాగునీటికి కరువు

### - పట్టించుకోని అధికారులు, పాలకులు





**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** మండలంలోని వరకాయ పొడి పంచాయతీలోని సాలిపేట సమీపం లో ఉన్న గ్రామదేవత పోలేరమ్మ వెలసి సుమారు వంద సంవ త్సరాలకు పైగా సాలిపేట వరకాయపొడి గ్రామాల మధ్యలో పోలేరమ్మ అమ్మవారువెలసి ఉన్నారు. అయితే ఆ అమ్మవారి దేవాల యానికి తోటపల్లిగూడూరు మండలం ముత్తుకూరు మండలం నెల్లూరు రూరల్ మండలం ఇందుకూరుపేట మండలం కాక ఇతర జిల్లాల నుంచి కూడా ఆదివారం, మంగళవారం భక్తులు వేలాదిగా అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుని పొంగల్లు పెట్టుకుని ఇక్కడే సేదతీరి అవసరమైతే కొంతమంది రాత్రి పూట అమ్మవారి వద్ద నిద్ర చేసి వెళ్తూ ఉంటారు. పోలేరమ్మ అమ్మవారు దేవాలయా నికి వచ్చే వారికి తాగేందుకు చుక్క నీరు కూడా ఆ దేవాలయంలో దొరకకపోవడం విశేషం 100 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఈ అమ్మవారి దేవాలయంలో ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వచ్చి ప్రత్యేక పూజలు కూడా చేసుకుంటూ ఉంటారని ఆ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న వారు చెబుతున్నారు. ఎన్నో సార్లు అమ్మవారి దేవాలయంలో పూజలు కోసం వచ్చే రాజకీయ నాయకులకు మొరపెట్టుకున్న మంచినీటి వసతి కల్పించేందుకు ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా చొరవ చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు కాకాని గోవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయనను వేడుకుంటే ఆ దేవాలయానికి సిమెంటు రోడ్డు వేయడం జరిగింది. దానికి ముందు నుంచి ఎన్నో సార్లు అప్పుడు ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని అమ్మవారి దేవాలయానికి తాగునీటి వసతి కల్పించమని వేడుకున్నామని ఇదిగో చూస్తా అంటూ కాలయాపన చేస్తూ వచ్చారని దేవాలయంలో పూజలు నిర్వహించే వారు గుర్తు చేశారు. అలాగే ఆయన తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గం రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉండి తరువాత మంత్రిగా పని చేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఎన్నోసార్లు ఈ గ్రామ దేవత అయిన పోలేరమ్మ దేవాలయానికి తాగునీటి వసతి కల్పించేందుకు కృషి చేయమని అడిగినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వార్త పత్రిక ప్రతినిధిని వారు సంప్రదించి వారి గోడు వెలుబోసుకున్నారు. ఎంతో కాలంగా సాలిపేట వరకాయపూడి గ్రామాల మధ్యలో ఉన్న పోలేరమ్మ దేవాలయంలో తాగేందుకు మీరు కూడా లేక ఇక్కడికి వచ్చే వందలాడి మంది భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని భక్తులు తెలిపారు. ఆ పోలేరమ్మ దేవాలయానికి సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల దూరం లో సాలిపేట అరకిలోమీటర్ దూరంలో వరకాయపూడి గ్రామాలు ఉన్నాయని ఆ గ్రామాలకు తాగేందుకు మంచినీరు పుష్కలంగా ఉన్నాయని వందలాది మంది భక్తులు వచ్చే పోలేరమ్మ దేవాలయానికి వచ్చే భక్తులకు తాగునీరు అందించడంలో అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఈ దేవాలయాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని పోలేరమ్మ దేవాలయానికి వచ్చే భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ దేవాలయం వద్ద గత 20 సంవత్సరాల క్రితం బోర్లు వేసి మంచినీటి వసతి కల్పించారని అప్పుడు కొద్దిగా తాగేందుకు నీరు దొరికేదని ఆ దేవాలయానికి చుట్టు పక్కల రొయ్యల గుంటలు, చేపల గుంటలు సాగు చేయడం మొదలు పెట్టిన తర్వాత రైతులు లోతు బోర్లు వేయడం ప్రారంభించిన తరువాత ఆ నీరు అంతా కలుషితమైన ఉప్పునీరుగా మారిపోయింది. ఆ విషయం మండలంలోని జిల్లాలోని నాయకులకు అధికారుల కు భాగా తెలుసు అయినా ఏ ఒక్కరూ దేవాలయంలో తాగునీరు లేదని తెలిసిన సంవత్సరాల తరబడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ప్రతి ఆదివారం మంగళవారం వంద లాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి పోలేరమ్మ దర్శనం చేసుకుని మొక్కుబడులు చెల్లించుకుని వెళ్తూ ఉంటారు. అయితే వారంతా వెళ్ళవద్దు వాటర్ క్యాన్లలో నీళ్ల తెచ్చుకొని మొక్కులు చెల్లించుకుని వెళ్ళవలసి వస్తుందని, అలా లేకుండా భక్తులకు ఈ దేవాలయంలో తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని భక్తులు అధికారులు, పాలకులను కోరుకుంటున్నారు.

## అండర్ 14 సౌత్ జోన్ జాతీయ స్థాయి బాయ్స్, గర్ల్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు




**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మే నెల మూడు, నాలుగు తేదీలలో జరగబోయే అండర్ 14 సౌత్ జోన్ జాతీయస్థాయి బాయ్స్ అండ్ గర్ల్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల యొక్క బ్రోచర్ నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు నెల్లూరు రూరల్ టిడిపి ఆఫీస్ నందు బ్రోచేర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ జిల్లా అధ్యక్షులు చెవుల యుగేందర్, వైస్ ప్రెసిడెంట్ గుద్లూరు రవిచంద్ర, కైపు లీలాధర్ రెడ్డి పి అజయ్ కుమార్ మాజీ మేయర్ నంది మండల భాను అసోసియేషన్ సభ్యులు గుద్దేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు నెల్లూరు పట్టణంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగే ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాల నుంచి బాల బాలికల జట్లు పాల్గొననున్నాయి. ఈ పోటీలు దిగ్విజయంగా జరగాలని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆయన సోదరుడు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

## ప్రతి నెల తప్పనిసరిగా గ్రామ సమాఖ్య సమావేశాలు నిర్వహించాలి

**కందుకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ప్రతి నెల గ్రామాల్లో ఉండే వీఓఏలు గ్రామ సమాఖ్య



సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. మంగళవారం మండల సమాఖ్య ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు అంగులూరి మాలతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏపీఎం సింహాద్రి రావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీఓఏలు ప్రతి నెల గ్రామ సమాఖ్య సమావేశాలు తప్పనిసరిగా జరపాలని మహిళలు పొదుపు సంఘాల ద్వారా లక్షాధికారులను చేయడమే కర్తవ్యంగా వీఓఏలు పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల సమాఖ్యలు అధ్యక్షురాళ్లు, సీసీలు, నారాయణమ్మ, మాధవరావు, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి

**మనుబోలు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మనుబోలు లోని గ్రంధాలయంలో సోమవారం నాడు వేసవి విజ్ఞాన




శిబిరం ప్రారంభించడం జరిగింది.అందు లో భాగంగా పిల్లల చేత కథల పుస్తకాలు చదివించారు. చదివిని పుస్తకాలలో ముఖ్యమైన అంశాలు తోటి విద్యార్థులకు వివరించడం జరిగింది.అనంతరం పిల్లలకు ఆటవిడుపు కొరకు చెస్ మరియు క్యారమ్‌బోర్డు ఆటలను ఆడించడం జరిగింది. ఈకార్యక్రమం జూన్ 6 వరకు ఉంటుందని వేసవి శిక్షణా తరగతులను తోటి విద్యార్థులకు తెలియజేసి పిల్లలు గ్రందాలయానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ వి.అరుణకుమార్ తెలియజేశారు. పిల్లలు మండుటెండలకు తిరగకుండా ఇలాంటి ఆహ్లాదకర వాతావరణంలో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలు పిల్లలు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేపై తరచూ రోడ్డుప్రమాదాలు-వారానికి ఒక వ్యక్తి మృతి

### నిబంధనలు పాటించని వైనం- పట్టించుకోని రవాణాశాఖాధికారులు



**వలేటివారిపాలెం ఏప్రిల్ 29, ప్రభాతవార్త** జాతీయ రహదారి 167బి పై కందు కూరు- పామూరు మధ్య తరచూ రోడ్డుప్రమాదాలు చోటుచే సుకుంటున్నాయి. వారానికి ఒక వ్యక్తి మృతిచెందుతున్నా రు.వాహన చోద కులు విపరీతమైన వేగంతో ట్రాఫిక్ నిబంధనలుకు విర్దుంగా ప్రయాణిస్తున్నారు. దీంతో ఇటీవల ముక్కు పచ్చలారని యువకుల ప్రాణాలు గాల్లో కలిశాయి.ఎంతో ఆశలు పెట్టుకు న్న ఆయా కుటుంబ సభ్యుల ఆశలు చిన్నాభిన్నం అయ్యాయి.నూతన జాతీయ రహదారి ఏర్పాటు, వాహనచోదకుల అవగాహన లోపం,ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం,రకరకాల వాహనాల రద్దీ తదతర కారణాల వలన నిత్యం ప్రమా దాలు చోటు చేసుకుంటు న్నాయి. పజలు,ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు.దీంతో ఈ విష యము చర్చనీయాంశమైంది. శింగరాయకొండ నుంచి మాలకొండవరకు జరుగుతున్న జాతీయరహదారి పను లు దాదాపు పూర్తయ్యాయి.ఈ రోడ్డుపై ,ఒంగోలు, కందుకూరు నుంచి బెంగుళూరు,పామూ రు,కొండా పురం,ఇసుకపాలెం, ప్రొద్దుటూరు, పులివెందుల బద్వేలు తదితర ప్రాంతాలవైపువెళ్లే బస్సులువెళ్తుంటాయి. దీనికి తోడు ఆటోలు,మోటార్‌బైక్‌లు, లారీలు, టాటామా జిక్ ఇలా రకరకాల వాహనాలు విపరీతమైన వేగంగా నడుస్తునా న్నయి.అనుభవం, అవగాహన లేనివారు, డ్రైవింగు లైసెన్స్‌లేనివారు, మైనర్లు, మందు బాబులు వా హనాలు అతివేగంగా వాహనాలు నడుపు తుం టారు. దీంతో మందు వెళ్తున్నవాహనాన్ని అదిగమించడంలోనూ ఎదురైన వాహనాలును తప్పించడంలోనూ ప్రమాదాలు జరుగుతున్నాయి.యువకులు, మైనర్లు, ట్రాక్టర్లుతోపాటు రకరకాల వాహనాలను నడుపుతుంటారు. మృదంలోనూ,సెల్‌పోన్‌లోనూ ఉంటారు. ట్రాక్టర్ల డ్రైవర్లు పక్కనే మహిళాలకూలీలను ఎక్కించుకొని టేప్‌రికార్డు పాటలువింటూ వెనకా ముందు వచ్చే వాహనాలను గమనించని రీతిలో ఉంటారు. దీంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా యి .ఇందులో బాగంగానే ఇటీవల ముక్కు పచ్చలారని సాఫ్ట్‌వేర్ యువకుడు బొంతవారిపాలెం వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు.అయ్యవారిపల్లెకు చెందిన ఇద్దరు యువకులు ఈ రోడ్డుపై ఆంజనేయులు స్వామి దేవాలయం-అయ్యవారిపల్లె మద్యలో జరిగిన ప్రమాదంలో మృతిచెందారు.ఇటీవల వేగంగా వెళ్లున్న బైక్ నుంచి ఓ మహిళ పోకూరు స్కూలు సమీపంలో జారిపడి ప్రమాదానికి గురైంది.రోళ్లపాడుకు చెందిన ఓయువకుడు, శింగమనేనిపల్లెకు,కందుకూరుకు చెందిన ఓయువ ఇంజనీర్లు అక్కడికక్కడే మృతిచెందారు.ఈ విదంగా తరచూ రోడ్డుప్రమాదాలు, దాదాపు వారానికి ఒక దుర్మరణం జరుగుతుంది. దీంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

**అడ్రస్‌లేని పోలీస్,రవాణాశాఖాధికారులు:** తరచూ రోడ్డుప్రమాదాలు, దుర్మరణాలు జరుగుతున్నా పోలీస్,రవాణాశాఖా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు.నిబందనల మేరకు ప్రయాణాన్ని అనుమతించాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. అనేక మంది క్షతగాత్రలవుతున్న, ప్రాణాలు పోతున్నప్పటికిని పోలీస్,రవాణాశాఖాధికారులు అడ్రసులేరు.కనీసం కౌన్సిలింగు ఇచ్చిన దాఖలాలు లేవు.వాహనాలకు,వాహనచోదకులుకు లైసెన్సు ఉందా లేదా అని కూడా విచారించే నాధుడే లేరు. దీంతో వాహనచోదకులు విచ్చలవిడిగా ప్రయాణిస్తున్నారు. తరచూ ప్రమాదాలు నెలకొంటున్నాయి.జాతీయ రహదారి167బి రకరకాల వాహనాలుతో రద్దీగా ఉంటుంది.మైనర్లు,డ్రైవింగు లైసెన్స్‌లేనివారు ట్రాక్టర్లు నడుపుతున్నారు.డ్రైవరు ప్రక్కనే కూలీలు కూర్చొంటారు. టేప్‌రికార్డు ఆన్ చేసి పాటలు పాడుతూ,సెల్‌పోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడుపుతుంటారు.అడిగేనాధుడే లేరన్న ధీమాతో ఉంటారు.ప్రమాదాల అనంతరం బాధపడుతుంటారు.వాహనచోదకులకు డ్రైవింగ్‌పై పూర్తిస్దాయి అవగాహనలేదు.ఈ విషయాన్ని అధికారులు గమనించి వాహనచోదకులుకు కౌన్సిలింగు ఇవ్వాలి. లేదా చట్టపరమైన చర్యలు అమలుచేస్తే కొంత మేర ప్రమాదాలు నివారించొచ్చునని పలువురు చెప్తున్నారు.

## ఎమ్మార్వో సేవలు ఆదర్శనీయం: ఎంపీపీ, జెడ్పీటీసీ



**వలేటివారిపాలెం ఏప్రిల్ 29, ప్రభాతవార్త** వలేటివారిపాలెం మండల తహసిల్దార్ అబ్దుల్ హమీద్ సేవలు పలువురికి ఆదర్శనీయమని స్దానిక ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతిలు అన్నారు.తహసిల్దార్ ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపద్యంలో స్దానిక ఎంపీడీవో నరేంద్రదేవ్ ఆయనను సహచర అధికారిగా గుర్తించి సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తన 39ఏళ సర్వీసులో 16అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.ఎటువంటి మచ్చలేకుండా క్రమశిక్షణతో కూడిన సేవలు ప్రజలకు అందించానన్నారు.టైలర్‌గా జీవితం ప్రారంభించిన తాను ఏపీపీఎస్సీ ద్వారా 1986లో సీతారామపురం మండలంలో టైపిస్టుగా తన ఉద్యోగజీవితం ప్రారంభించినట్లు వివరిం చారు. ప్రస్తుతం తహసిల్దార్‌స్దాయిలో ఎటువంటి కళంకం లేకుండా పదవీ విరమణ చేయనున్నట్లు తెలిపారు. తన సర్వీసుకాలంలో ఒక్క మెడికల్ లీవుగానీ,సంపాదిత సెలవుగానీ ఉపయోగించలేదన్నారు.బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించానన్నారు.పేదలకోసం పాటుపడ్డానన్నారు.అయితే వలేటివారి పాలెం మండలంలో క్షేత్ర స్దాయి సిబ్బంది చేత పనిచేయంచడంలో కొంత ఇబ్బందిని ఎదుర్కొన్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీపీ,జెడ్పీటీసీలు మాట్లాడుతూ తహసిల్దార్ హమీద్ సేవలు ప్రశంసనీయమని,పలువురికి ఆదర్శనీ యమ న్నారు.ఎంపీడీవో మాట్లాడుతూ తన సహచర అధికారి తహసిల్దార్ సేవలు ఆదర్శనీయమని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ మధుబాబు, ఈవోఆర్డీ రమేష్‌బాబు,ఏపీవో దయాసాగర్, ఏపీఎం సురేష్, ఏవో హేమంత్ భరత్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, సర్పంచ్‌లు దేగా బుజ్జి,చుండి సతీష్, శ్రీలతతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం-ఒక వ్యక్తి దుర్మరణం



**వలేటివారిపాలెం ఏప్రిల్ 29, ప్రభాతవార్త** వలేటివారిపాలెం సమీపాన జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొల్లూరి మాధవరావు(48) అక్కడికక్కడే మృతిచెందారు.మోటారు బైక్ మీద వెళ్తున్న మాధవరావు ట్రాక్టర్‌తో జరిగిన ప్రమాదంలో దుర్మరణం చెందారు.అత్తంటివారిపాలెం మాజీ ఉపసర్పంచ్ నరసయ్య కుమారుడుగా ఈయనను గుర్తించారు. విషయం తెలుసుకున్న 108సిబ్బంది సంఘటనా స్దలంకు చేరారు.అయినా అప్పటికే మాధవరావు మృతిచెందారు. మృతునికి బార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## సర్వసభ్యసమావేశం వాయిదా




వలేటివారిపాలెం ఏప్రిల్ 29, ప్రభాతవార్తవలేటివారిపాలెం మండల పరిషత్ సర్వసభ్యసమావేశం కోరం లేనందున వాయిదా వేస్తున్నట్లు మండల ఎంపీపీ పొనుగోటి మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతిలు తెలిపారు.మంగళవారం స్దానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలపరిషత్ జనరల్‌బాడీ సమావేశం ఏర్పాటుచేశారు.మధ్యాహ్నం 2.30గ౹౹లకు ప్రారంభించాల్సిన సమావేశంకు ఎంపీపీ మౌనిక,జెడ్పీటీసీ ఇంటూరి భారతిలుతోపాటు ఎంపీడీవో నరేంద్రదేవ్,తహసిల్దార్ అబ్దుల్ హమీద్,ఈవోఆర్డీ రమేష్‌బాబు, ఏఈలు మధుబాబు, ఏపీఎం సురేష్‌లతోపాటు పలువురు అధికారులు సకాలంలో హాజరయ్యారు.కానీ ఎంపీటీసీలు 4గం౹౹ల వరకు హాజరుకాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీతోపాటు జెడ్పీటీసీ భారతిలు సభాముఖంగా ప్రకటించారు.సమావేశాన్ని తిరిగి ఎపుడు నిర్వహించేది త్వరలో తెలియచేస్తామని ఎంపీడీవో నరేంద్రదేవ్ తెలిపారు.

## కథలు పిల్లల భవిష్యత్తుకు పునాది

### - విశ్రాంత చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ వెలుగోటి రాములు



**వింజమూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** కథలు పిల్లల భవిష్యత్తుకు పునాది లాంటివని అలాంటి కథల వల్ల ప్రేరేపితులై జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకునేందుకు దోహదపడతాయని విశ్రాంత చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ వెలుగోటి రాములు పేర్కొన్నారు. వింజమూరు శాఖ గ్రంధాలయ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరం రెండవ రోజు కథలు చెప్పించడం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్రంధాలయఅధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ కథలు అనేది చాలా చిన్న విషయంగానే అనిపించినా అందులో ఉన్న పరమార్ధం చాలా గొప్పగా ఉంటుందని తెలిపారు. మహారాష్ట్ర చక్రవర్తి శివాజీ తల్లి జిజియా బాయి చిన్నతనం నుండే శివాజీకి రామాయణ భారత్ భాగవత గ్రంధాలలోని కథలను చెప్పి వారిలో ఉండే ధైర్యగుణం ధర్మతత్పరత హింధూ ధర్మ పరిరక్షణ తదితర గుణాలు అలవాడే విధంగా శివాజీని తీర్చిదిద్దింది. ఇది చరిత్ర చెప్పిన పాఠాలు తెలుసుకోదగినవి కాబట్టి చిన్న తనంలో మన బామ్మలు అమ్మమ్మలు తన మనవళ్లను ఒడిలో పట్టుకోబెట్టుకొని నీతి కథలు చెప్పి నిద్రపుచ్చే వారని అంటే ఆ కథలలో ఉన్న మాధుర్యాన్ని నీతిని ఆ చిన్నారులు గ్రహించి వాటి ప్రభావం వయస్సు పెరిగిన తర్వాత ఏర్పడుతుందనే భావంతో ఆ విధంగా చెప్పేవారన్నారు. కాబట్టి ప్రస్తుతం విద్యార్ధులు కూడా నీతి కథలను చదివేందుకు గ్రంధాలయాలను ఉపయోగించుకుని దేశభక్తిని కలిగి తమ జీవితానికి బంగారు భవిష్యత్తు కలిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను గ్రంధాలయం ద్వారా ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్ధులు ఉన్నారు.

## గ్రామ కమిటీలతో పార్టీ పటిష్టం



**వింజమూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** గ్రామ కమిటీలతో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఏర్పడిందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఏకిస్తీపురం చింతల జ్ఞపాలెం చంద్ర పడియ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించి గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. గ్రామస్తులు తమ గ్రామంలో ఉన్న భూ సమస్యలను అలాగే సీసీ రోడ్ల ఏర్పాటు తాగునీరు విద్యుత్ సరఫరా తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మీ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని వారికి తెలిపారు. అనంతరం గ్రామ కమిటీలను మండల తెలుగుదేశం నాయకులు స్థానిక నాయకులతో కలిసి ఈ కమిటీలను ఏర్పాటు చేశారు.మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, పొలిటికల్ మేనేజర్ స్థానిక గ్రామ నాయకులు చాట్ల కృష్ణారెడ్డి, సర్పంచ్ చాట్ల రమణారెడ్డి, చాట్ల రమేష్‌రెడ్డి, లక్కు వెంకటేశ్వరరెడ్డి, దిద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, కే.శ్రీనివాసులు ఉన్నారు.

## పక్కా గృహాలు సత్వరమే పూర్తి చేయాలని



**ఉదయగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం లేఅవుట్‌లో లబ్దిదారులు నిర్మిచుకునే పక్కా గృహాలు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ ఈఈ ఎంవీ మోహన్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన ఉదయగిరి హౌసింగ్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వం బీసీ, ఓసీలకు, 2.30, ఎస్టీలకు రూ.2.50లక్షల రూపాయలు వంతున బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు.

## విశ్వనాధరావుపేట లో విషాదం రోడ్డు ప్రమాదం లో ఇద్దరు స్నేహితులు మృతి




**బిట్రగుంట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ లో మంగళవారం విషాదఛాయలు నెలకొన్నాయి. పంచాయతీ లోని రామస్వామిపాలెం, ఇబ్రహీంపేటకు చెందిన ఇరువురు స్నేహితులు ప్రవీణ్(26),మన్సూర్ (27) లు నెల్లూరు లో పని ముగించుకొని సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో మోటార్ సైకిల్ పైన బిట్రగుంట కు తిరిగి వస్తుండగా కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో ఆగివున్న లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో ఈ విషయం మంగళవారం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. చేతికి వచ్చిన కొడుకులను కోల్పోవడం తో తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సింది.

## రొయ్యలగుంటలను తొలగించకపోతే చర్యలు తప్పవు

### వార్త కథనానికి స్పందించిన ఫిషరీస్ అధికారులు



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీ బీట్ వన్‌లో ఉన్న పాముల వారి కండ్రిగ గ్రామంలో వార్తా కథనానికి స్పందించి ఫిషరీస్ ఏడీ మంగళవారం పాముల వారి కండ్రిగలో ఆయనతో పాటు వారి సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈపర్యటనలో ఆయన స్వతహాగా చూసి వాస్తవాలను నిర్ధారించుకొని ప్రత్యేకించి వార్తా ప్రతినిధికి ఫోన్ చేసి ఆ గ్రామానికి రమ్మని.. ఉన్న పరిస్థితులను ఆయన వార్త ప్రతినిధికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గుంటలు ఉన్న మాట వాస్తవం వాటిని తొలగించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని అలాగే లైసెన్స్ లేకుండా రొయ్యలు, చేపల గుంటలు సాగు చేస్తున్నారని అలాంటి వారిపై తక్షణ చర్యలు చేపట్టి వారికి నోటీసులు ఇచ్చి ఆ గుంటలను తొలగించేందుకు చర్యలు చేపడతామని ఫిషరీస్ ఏడీ చాంద్ భాషా తెలిపారు. అలాగే తోటపల్లిగూడూరు మండలంలో గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి కోడూరు పంచాయతీ బీట్ వన్‌లో ఉన్న పాముల వారి కండ్రిగ గ్రామంలో కోడూరు గ్రామ ఫిషరీస్ అధికారి సుప్రియతో కలిసి ఆయన కలియతిరిగారు. గ్రామస్తులతో ఫిషరీస్ ఏడీ చాన్ భాషా మాట్లాడుతూ మీకు ఇక్కడ ఉన్న సమస్యలు ఏమిటో మాకు తెలియచేయాలని ఆయన స్థానికులను కోరారు. అందుకు స్పందించిన స్థానికంగా ఉన్న కావలి సురేష్ మాట్లాడుతూ అక్కడ తమకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకునేందుకే మా గ్రామస్తులందరం సోమవారం గ్రీవెన్స్ కెళ్లి అర్జీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అందుకు స్పందించిన వేడి చాంద్ భాషలతో మాట్లాడుతూ గుంటలు ఎంత కాలం నుంచి వేసి ఉన్నారు. గతంలో మీరు ప్రశ్నించలేదా అని గ్రామస్తులను అడిగారు ప్రశ్నించాం అయినా మాకు సమాధానం చెప్పలేదు అంటూ చాంద్ భాషకు గ్రామస్తులు వివరణ ఇచ్చారు. అందుకు స్పందించిన ఫిషరీస్ ఏడీ చాంద్ భాష మాట్లాడుతూ ఈ విషయం మాదృష్టికి వచ్చిందని, దీనిని పరిష్కరించేందుకు మేము కృషి చేసి గిరిజన కుటుంబాలు అనారోగ్యాలు భారిన పడకుండా నివారించేందుకు తక్షణం చర్యలు చేపట్టి ఇళ్ల మధ్యలో ఉన్న ఈ గుంటలను తొలగించి గతంలో లాగా వరి నాట్లు వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు భరోసా కల్పించారు. అయితే ఇక్కడ ఇళ్ల మధ్యలో గిరిజన కుటుంబాలకు అన్యాయం చేస్తూ అక్రమంగా రొయ్యల గుంటలు సాగు చేయడం అదేమని అడిగితే గిరిజనులపై దౌర్జన్యం చేయడంపై ఫిషరీస్ ఏడీ చాంద్ భాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదేమైనా వారం పది రోజులలో ఇళ్ల పక్కన ఉన్న రొయ్యలు, చేపల గుంటలను ఎలాంటి పరిమిషన్ లేకుండా వేసుకున్న రైతులకు నోటీసులు మంజూరు చేసి వారి ద్వారానే గుంటలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఏడీ చాంద్ భాషా తెలిపారు. మేము ఇచ్చిన నోటీసులకు స్పందించేందుకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. అలాగే మండలంలో ఎక్కడైనా ఫిషరీస్ అధికారుల వద్ద నుంచి లైసెన్సులు లేకుండా రొయ్యల గుంటలు, చేపల గుంటలు సాగు చేస్తున్న వారిపై తక్షణం చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఆయన తేల్చిచెప్పారు. తోటపల్లిగూడూరు మండలంలో ఏడీ చాంద్ భాషాతో పాటు పంచాయతీ ఫిషరీస్ అధికారి సుప్రియ, మరి కొంత మంది పాల్గొన్నారు.

## గోమాతలకు ఉచ్చులు ఆపై వధ

### - ఉదయగిరి అడవుల్లో దాష్టికం



**ఉదయగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** గోమాతలకు భారత సంస్కృతి సంప్రదాయాల్లో విశిష్ట స్థానం ఉంది. వ్యవసాయంలో కానీ పాడిలో కానీ ప్రధమ స్థానం గోమాతదే. కానీ అలాంటి గోమాతలు ఉదయగిరి అడవుల్లో అడవి ఆవులుగా మారిపోయి ప్రకృతి ఒడిలోనే జీవనం సాగిస్తున్నాయి. అలాంటి ఆవుల కోసం రాత్రి వేళల్లో ఉచ్చులు వేసి బంధించి తెల్లవారుజామున తీసుకువచ్చి వధిస్తున్నారు. కొందరు స్థానికులు ప్రశాంతతకు మారుపేరైన ఉదయగిరి అడవుల్లో ఇంతటి దాష్టికం జరుగుతున్నా అటవీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం ఒక విశేషం. అంతే కాదు పంచాయతీ అధికారులు కానీ స్థానిక పోలీసులక కానీ వధించే ఆవులను ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు. ఎవరు అమ్మారు ఎక్కడ కొన్నారు అనే ప్రశ్నలు లేకుండా చూసి చూడనట్టు వదిలేయడం మరొక విచిత్రం. ఉదయగిరిలో ఎటు చూసినా రోడ్లపై ఆవులు కనిపిస్తూ ఉంటాయి. వీటికి యజమానులు ఎవరు ఉండరు. ఎవరికి డబ్బు అవసరం అయితే వారే యజమాని అవతారం ఎత్తి కబేళాలకు తరలిస్తుంటారు. అనంతసాగరం మర్రిపాడు ప్రాంతాల్లో అదృశ్యం అవుతున్న ఆవులు ఉదయగిరి వాళ్లే అపహరిస్తున్నారు. అనేది అక్షర సత్యం అంటున్నారు. స్థానికులు గతంలో ఇక్కడి నుంచి వెళ్లి అక్కడ ఆవులకు ఉచ్చులు వేసి తరలించే క్రమంలో పోలీసులు పట్టుకున్న సందర్భాలు కూడా అనేకం ఉన్నాయని ఆధారాలతో సహా నిరూపితమవుతున్న ప్రతి రోజు ఉదయగిరిలో గోవధ జరుగుతున్న ఎవరు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా ఒక జంతువును వధించాలంటే ఒట్టిపోయినది కానీ చెప్పుతున్నది కానీ తీసుకొస్తారు. కానీ అర్ధరాత్రి దొంగతనంగా ఉచ్చులు వేసి తీసుకుని వస్తున్న ఆవులు లేక దూడలా లేక పసి బిడ్డ తల్లుల అనేది ఈ రాక్షసులకు అర్ధం కాదు. ప్రతి రోజు ఉదయాన్నే గోమాతకు పసుపు కుంకుమ పెట్టి పూజిస్తారు. కానీ వాటి కనీసం ఒక బకెట్ నీరు పెట్టి దాహం కూడా తీర్చరని పలువురు ఆరోపిస్తున్నారు. అడవుల్లో ఉచ్చులు వేస్తే ఆవులు మాత్రమే పడాతయా.. ఎన్నో అడవి ప్రాణులు కూడా పడవచ్చు కదా. క్షేత్ర స్థాయి అటవీ సిబ్బంది వీళ్ళని అడవుల్లోకి ఎలా అనుమతిస్తారు అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఏదీ ఏమైనా అపహరించుకు వస్తున్న ఆవులపై వధిస్తున్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాల్సి న బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఉందని స్థానికులు అంటున్నారు.

## మృతలకు నివాళిగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



**నెల్లూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త-విద్య :** ఇటీవల పెహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన బాధితులకు నివాళులు అర్పిస్తూ మంగళవార నగరంలోని స్దానిక నాగుల మిట్ట ప్రాంతంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార ్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా ఫిల్మ్ డిస్ ్టబ్యూటర్స్ అసోసియేషన్ అధ్య క్షులు ఏ.నాగిరెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఉగ్రవాద చర్యలతో అనేక కుటంబాలు చిన్నాబిన్నమైయ్యాయన్నారు. ఇటవంటి చర్యలు జరుగటం దారుణమన్నారు. మృతుల కుటంబాలకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏ.శివారెడ్డి,కిరణ్, ఎస్‌కే ఆసిఫ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తక పాటన ప్రాముఖ్యత లైబ్రరియన్ నిరూప




**విడవలూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** విద్యార్థిని విద్యార్థులకు కథలు పుస్తక ప్రదర్శన వంటి స్థానిక గ్రంథాలయంలో అందుబాటులో ఉండడం జరుగుతుందని లైబ్రేరియన్ నిరుప పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పాటన ప్రాముఖ్యత విషయాలపై అవగాహన తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్జీవో శేఖర్, లాయర్ సురేంద్ర, పద్మావతి పాల్గొన్నారు.

## రుద్రకోట, సర్వాయపాలెం పీడర్ల పవర్ సప్లయ్‌కు అంతరాయం

**కావలిరూరల్, ఏప్రిల్29 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం రుద్రకోట, సర్వాయపాలెం పీడర్లయొక్క పవర్ సప్లయ్‌కు నేటి నుండి వారం రోజులపాటు హైవే రోడ్డునందు టవర్స్ బిగిస్తున్నందున ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు విద్యుత్‌కు అంతరాయం కలుగునని కావలిరూరల్ మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులురెడ్డి మంగళవారం తెలియచేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. అదే విధంగా నేటినుండి రుద్రకోట, సర్వాయపాలెం పీడర్లనుండి వ్యవసాయ విద్యుత్ ఉదయం 4:30 గంటలకు సప్లయ్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. కావున రుద్రకోట, సర్వాయపాలెం పీడర్లయొక్క పవర్ సప్లయ్ వినియోగదారులు గమనించగలరని తెలియచేశారు.

## చెడు ప్రభావాలను విడిచి నేరప్రవృత్తికి దూరంగా ఉండాలి

### అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ విక్రమ్‌సింహ్వ

**కావలి, ఏప్రిల్29 ప్రభాతవార్త :** సమాజంలో చెడు ప్రభావాలను విడిచి నేరప్రవృత్తికి దూరంగా ఉండాలని, మంచిగా మెలగాలని కావలి అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సింహ్వ తెలిపారు. కావలి సబ్‌జైలులో మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఉపాధి అవకాశాలు ఉపయోగించుకుని సమాజంలో గౌరవంగా జీవితం గడపాలన్నారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. చట్టాలపై ఖైదీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్‌ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, జైలు సూపరిండెంట్ చిన్నసుబ్బయ్య, జైలు స్బిబంది, లోక్‌అదాలత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దామిశెట్టి కష్టపడి పారిశ్రామికవేత్తగా ఎదిగారు

### దామిశెట్టి శీనయ్యకు నివాళులర్పించిన రెడ్‌క్రాస్ సభ్యులు



**కావలి, ఏప్రిల్29 ప్రభాతవార్త :** దామిశెట్టి శీనయ్య కష్టపడి చిన్న స్థాయినుండి పారిశ్రామికవేత్తగా ఎదిగారని, ఎంతో మందికి ఉపాధి కల్పించారని ఆయన మృతి తీరనిలోటు అని కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ జీవితపోషక సభ్యులు, వ్యాక్సిన్‌సెంటర్ దాత దామిశెట్టికి మంగళవారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో సంతాపసభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ మాట్లాడారు. కావలిలో రైస్‌మిల్లులు, ఆయిల్ మిల్లులు ఏర్పాటుచేసి పలువురికి ఉపాధి కల్పించారన్నారు. అంతేకాకుండా ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి పలువురు పేద విద్యార్థులకు విద్యాదానం చేశారన్నారు. రెడ్‌క్రాస్ పోషకసభ్యత్వం స్వీకరించడంతోపాటు వారి తల్లిదండ్రులపేరుతో వ్యాక్సిన్ సెంటర్ ఏర్పాటుకు సహకరించారన్నారు. రెడ్‌క్రాస్ పోషకసభ్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా రఘుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ దామిశెట్టి శీనయ్య చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా అందరిని ఆప్యాయతతో పలుకరిస్తారన్నారు. వారి సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి సహకరిస్తారన్నారు. చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పామూరి శ్రీధర్, కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్, జనవిజ్ఞానవేదిక అద్యక్షులు తోట వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి మురళికృష్ణ, తదితరులు దామిశెట్టితో ఉన్న అనుబంధం రెడ్‌క్రాస్‌కు సహకరించిన తీరుపట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సలహామండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, రెడ్‌క్రాస్ బాధ్యులు కె.హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, బియస్.ప్రసాద్, నల్లిపోగు ప్రణీత్, దామిశెట్టి సురేంద్ర, రెడ్‌క్రాస్ సిబ్బంది, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## రైతులకు అవగాహన ఏవో వెంకట కృష్ణయ్య



**విడవలూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మండలంలోని చౌక చర్ల పంచాయతీ గ్రామపంచాయతీలో మట్టి నమూనా పరీక్షలు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు మట్టి నమూనా పాటించాలి తద్వారా దిగుబడులు రావడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు యువకులు మృతి

**కొడవలూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మండలంలోని జాతీయ రహదారిపై ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. బోగోలు మండలం రామస్వామి పాలెంకు చెందిన ప్రవీణ్, ఇబ్రహీంపట్నంకు చెందిన మన్సూర్ ఇద్దరు స్నేహితులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## ఎన్‌డిసిసిబి చైర్మెన్‌ను కలిసిన నాయకులు



**అనంతసాగరం, ఏప్రిల్29, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా సహకార సంఘం సెంట్రల్ బ్యాంక్ చైర్మెన్‌గా మెటుకూరు ధనుంజయరెడ్డి ఎంపికైన విషయం తెలిసిందే. మంగళవారం గౌరవరం గ్రామ సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు , నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత క్యానిర్వాహక కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు లు మెటుకూరు ధనుంజయరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేటలో వేసవివిజ్ఞాన శిబిరాలు ప్రారంభం



**అనుమసముద్రంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మంగళశారం వేసవి విజ్ఞాన శిబిరాలను ప్రాథమిక పాఠశాల లో ప్రారంభించారు. ఈవిజ్ఞాన శిబిరాలకు సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వేసవి సెలవుల్లో ప్రతి విద్యార్థి పాల్గొని గ్రంథాల యంలోని కథల పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్ , జీవిత చరిత్రలు, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఈ విజ్ఞానశిబిరాలు జూన్ నెల 6వ తేదీ వరకు నిర్వహించబడతాయని లైబ్రేరియన్ ఒ.శ్రీనివాసరాజు తెలిపారు. నాణేల సేకరణ కర్త ఎం.డి.వాయిజ్ పాల్గొన్నారు.

## నేడు ఎంఎల్‌ఎ రాక



**వరికుంటపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** వివిద అభివృద్ధి పనుల ప్రారంబోత్స వాకు ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ నేడు జి కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించనున్నాడని మండలపార్టి అద్యక్షుడు చంద్రా మధుసుదన్‌రావు తెలిపాడు. బుదవారం ఉదయం 10.30గంటలకు జి కొండారెడ్డిపల్లి గ్రామంలో సిమెంటురోడ్ ప్రారంబోత్స వం,వైసిపి పార్టికి చెందిన సీనియర్ నాయకుడు మూలే వీరారెడ్డి తన అనుచరులతో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సమక్షంలో తెలుగుదేశంపార్టిలో చేరనున్నారని కాబట్టి మండలంలోని టిడిపి నాయకులు,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు తరలిరావాలని ఆయన కోరారు.

## తాగునీటిని ప్రాపెసింగ్ ప్లాంట్లకు, పంట తోటలకు

### వినియోగించడం అన్యాయం



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** దాహార్తిని తీర్చే పంచాయతీ తాగునీటిని ప్రాపెసింగ్ ప్లాంట్లకు, పంట తోటలకు వినియోగించడం అన్యాయమని రాముడుపాలెం పంపు ఆపరే టర్స్ నాగరాజు, మోషే విలేకర్ల సమావేశం నిర్వహి ంచారు. మంగళవారం మండలంలోని గంగపట్నం గ్రామంలోని వెంక టేశ్వరపురం వద్ద ఉన్న రొయ్యల ప్రాపెసింగ్ ప్లాంట్ వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదివర్తిపాలెం నుంచి రాముడుపాలెం వెళ్లే మంచినీటి పైపులైన్లను కొంత మంది అక్రమార్కులు అడ్డదారుల్లో పైపులైను మళ్లించి రొయ్యల ప్రాపెసింగ్ ప్లాంటుకు, ఐదు ఎకరాల మునగ తోటకు వాడుతున్నారని వాపోయారు. రాముడుపాలెం గ్రామ ప్రజలకు తాగేందుకు నీళ్ల రాకపోవడంతో ఆరా తీయగా కొందరు వ్యక్తులు మార్గం మధ్యలో అడ్డగోలుగా పైపును తవ్వి తాగునీటిని తమ సొంతవ్యాపారాలు నిమిత్తం వినియోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు తెలియజేయగా వారు ఏమి పట్టించుకోకపోవడంతో మీడియా దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ఉన్నతాధికారులు ఈ సమస్యపై చర్యలు తీసుకుని పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.

## ప్రతిభకు పట్టాభిషేకం



**బుచ్చి ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ప్రతిభ కలిగిన విద్యార్థుల్ని ప్రోత్సహించాలని దగదర్తి మండలం ఎంఇఒ ఎం.బాస్కర్ పేర్కనారు. నారాయణపురం ప్రాధమిక పాఠశాలలో మంగళవారం గ్రామానికి చెందిన 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన కొమర ప్రణీత, కె.నితీష్‌కుమార్, డి స్రవంతి, ఇ అభిలా ష్‌లను ప్రతిభా పురస్కారాలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చదువుతుతోనే ఉన్న త శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. విద్యార్ది యొక్క అల్‌రౌండ్ డెవలప్‌మెంట్ సాధించడంలో ప్రభుత్వ పాఠశాలలే ఈ ఫలితాలకు ఉదాహరణ అని,ప్రతి విద్యార్ది ప్రభుత్వ పాఠశాలలో చదివి ఆదర్శంగా నిలవాలని కోరారు. కట్టుబడిపాళెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి సుబ్బారావు మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువు ఆచదువే ప్రపంచంలో ఉన్నంతంగా మిమ్మల్ని నిలబెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రచియత మురళీ మోహన్‌రాజు మాట్లాడుతు గుడి కన్న బడి మిన్నగా భావించే ప్రధానోపాధ్యాయులు చీదరాల చెన్నయ్య తన సొంత నిధులతో పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నారని అన్నారు. చెన్నయ్య చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కల్పన, స్కూల్ చైర్మన్ మూర్ల గోవర్ధన్, షేక్ ఉస్మాన్, సురేంద్ర, విద్యార్దులు,గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు




**మనుబోలు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఐసిడిఎస్ ప్రాజక్టు డైరక్టర్ ఎస్.సువర్ణ సూచ నల మేరకు మంగళవారం నాడు మండల సమైక్య సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సఖివన్‌స్టాప్ సెంటర్ నుండి ఎన్ ప్రగతి సాధన, ఐసిపిఎస్ నుండి సుమ బి శైలజలు ఈకార్యక్రమంలో పాల్గోని సిబ్బందికి పోక్సెయాక్ట్ 2012 గురించి పిఒఎస్‌హెచ్ యాక్ట్ 2013 మరియు చైల్ట్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 మరియు 112 సైబర్ క్రైమ్ 1930 మరియు చైల్ట్ మ్యారేజి ప్రోహిబిషన్ యాక్ట్ 2006 గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహాల నష్టాలను వాటిని అరికట్టుటకు అందరు తీసుకోవాల్సి న చర్యలు బాల్య వివాహాలు జరిపించిన వారిపై ఎటువంటి చట్టాలు వర్తింప చేస్తారు వారికి పడే శిక్ష గురించి జరిగింది. తదుపరి లైంగిక వేదింపుల నుండి ఏవిధంగా రక్షణ కల్పించుకోవాలి గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అందరికి అవగాహన కల్పిచండం జరిగింది. ఈకార్యక్రమంలో ఏంపిఎం వనజాక్షి ,ఏరియా కో ఆర్డినేటర్ మధుసూదన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ, సిసిలు ,విఒలు గ్రామ సమైక్య అద్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు నిర్దిష్ట చర్యలు తీసుకోండి -కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల నియంత్ర ణకు నిర్దిష్టమైన చర్యలు తీసుకొని, శస్త్ర చికిత్సల కాలంలో వాటికి అవసరమైన ఆహారం, మందులను అందించి వేగవంతంగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ వెటర్నరీ వైద్యులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 5 వ డివిజన్ వైకుంఠపురం, సత్యనారాయణపురం, నేత నగర్, అహ్మద్ నగర్, అరవపాలెం, స్థానిక 6 వ డివిజన్ స్టోన్ హౌస్ పేట, చెన్నూరు వారి వీధి, సాలె వీధి తదితర ప్రాంతాలలో మంగళవారం పర్యటించారు. పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోని ఏ.బి.సి కేంద్రం ద్వారా వీధి కుక్కల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, వాక్సినేషన్ తప్పనిసరిగా ఇప్పించాలని సూచించారు. శస్త్ర చికిత్స సమయంలో తగిన మోతాదులో ఆహారం అందించి సంరక్షించాలని, అవసరమైన వైద్య సదుపాయాలు, మందులను తప్పనిసరిగా ఇప్పించి ఆరోగ్యవంతంగా తిరిగి కోలుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. స్థానిక బోడి గాడి తోట, అహ్మద్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. డివిజన్ల వ్యాప్తంగా డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా సిబ్బంది చేపట్టేలా పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన అపార్ట్మెంట్ ను కమిషనర్ పరిశీలించి, బిల్డింగ్ ప్లాన్ అనుమతులను తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదును కమిషనర్ పరిశీలించి తగిన పరిష్కారం చూపించాల్సిందిగా రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోని అన్న క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. నెల్లూరు నగర పాలక సంస్థ వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, ఇంజనీరింగ్ విభాగం డి.ఈ.ఈ.ముజాహిద్దీన్, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా,పట్టణ ప్రణాళికవిభాగం, వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం ఆత్మకూరు పర్యటనను అడ్డుకుంటాం ఆర్ పి ఐ



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుపరిచి పర్యటనలు కు రావాలని ఆర్ పి ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు మంగళవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పత్రికా ప్రకటనల్లో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు గతఎన్నికల్లో పేదలకు ఇచ్చిన హామీలు అమలుపరిచి పర్యటన కార్యక్రమాలు జరుపుకోవాలని కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు తొమ్మిది నెలలు గడిచిన ఇంతవరకు హామీలు అమలు చేయకుండా పర్యటనలు పేరుతో ప్రజల్లో తిరగడం ఎంత వరకు సబబుఅని అన్నారు. సూపర్ సిక్స్ పథకం అమలు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితమన్నారు. ఏ పథకం పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. పేదల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం అన్నారు.కానీ కూటమి ప్రభుత్వంలో ఆదిశగా పని చేయలేదని ఆరోపించారు. పేదలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో పేద ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఆదాయం పర్సంటేజీలు వచ్చే పనుల్లో ఉన్న శ్రద్ధ పేద దళితులు సమస్యలు వారికి పట్టదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాస్వామ్యంలో పర్యటనలు జరుపుకోవాలని ,అలాగే హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆర్ పి ఐ పార్టీ మీ పర్యటనలు అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంతంలో 1.30 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు జరుగుతున్న సబ్ ట్రెజరీ కార్యాలయ భవన నిర్మాణ పనులను మంగళవారం సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులు పొందిన కాంట్రాక్టర్‌తో మా ట్లాడుతూ చేపట్టిన నిర్మాణ పనులు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి నాణ్యతా ప్రమా ణంలో ఉండాలన్నారు. చేపడుతున్న పనులు మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. నాణ్యతా విషయంలో ఎక్కడా రాజీ లేకుండా పనులు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ట్రెజరీ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## వీడియో, ఫోటోగ్రాఫర్లకు 300 హెల్మెట్లు అందచేసిన డాక్టర్ రామస్వామి



**కావలి, ఏప్రిల్29 ప్రభాతవార్త** కావలి ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు కావలి డాక్టర్ మంచిగంటి రామస్వామి వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ ఎం.రామస్వామి 300 హెల్మెట్లు అందచేసి ఆయన దాతృత్వాన్ని మరోసారి చాటిచెప్పారు. మంగళ వారం డాక్టర్ రామస్వామి మా ట్లాడారు. ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు విధి నిర్వహణలో కార్యక్రమాలు కవర్ చేసేందుకు వెళు తుం టారన్నారు. ఎక్కువమంది ద్విచక్రవాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారన్నారు. వారి భద్రతను దృష్టిలోపెట్టుకుని 300 హెల్మెట్లను అందచేయడం జరిగిందన్నారు. ద్విచక్రవాహనదారులందరూ హెల్మెట్ ధరించి ప్రమాద సమయంలో ప్రాణరక్షణ పొందాలని కావలి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఆర్.సుంద ర్‌రావు కోరారు. హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలని కోరుతూ ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు కావలి భాష్యం పాఠశాలనుంచి ఐకాన్ సెంటర్‌వరకు బైక్‌ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఈ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ప్రసాద్, ఉపాధ్యక్షులు వి.హనోక్‌పాల్, కార్యదర్శి సిహెచ్. మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో చైతన్య మాస మంగళవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లిపత్రాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తులతో ప్రదర్శన



**బుచ్చి ఏప్రిల్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉలామా కమీటి ఆధ్వర్యయంలో పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తు క్యాండిల్స్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఉగ్రవాదం నశించాలంటు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మౌలానా రిజ్వానా మాట్లాడుతు పహల్గాం ఉగ్రదాడి భారతదేశంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ నశించాలని ఉద్ఘాటించారు. పహల్గాం దాడిని హిందూ ముస్లీం దాడిగా కొందరు అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. భారతదేశంలో కుల మాతలకు అతీతంగా అందరు అన్నదమ్ములులా కలిసి వుండి ఉగ్రవాదంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉలమా కమీటి సభ్యులు మౌలానా అబ్దుల్ హమీద్,అహ్మద్‌భాషా, అబూబకర్,రబ్బాని కమీటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టిడిపికి చెందిన 25 కుటుంబాలు



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఆఫీసులో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని, వైసీపీ 52 డివిజన్ ఇంచార్జ్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 25 కుటుంబాలు కలిసి పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగాతాము సేవలందిస్తామని వారు తెలిపారు. పార్టీకి అండగా సేవలందించిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుపెట్టుకుని వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని చంద్రశేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు.




## లోకోస్ యాప్ మరింత వేగవంతం కావాలి



**కోవూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవోఏలు లోకోస్ యాప్‌పై పూర్తిస్థాయిలో పొదుపు గ్రూపు సభ్యులకు అవగాహన పెంచి పారదర్శకంగా పూర్తి చేయాలని విజయవాడ నుంచి వచ్చిన సీఆర్‌పీలు అనురాధ , ఈశ్వరిలు తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో లోకోస్ యాప్‌పై వీవోఏలకు , సీసీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ లోకోస్ యాప్‌లో ప్రతి పొదుపు గ్రూపుకు సంబంధించిన గ్రూపు సభ్యులు, వారికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ యాప్‌లో తప్పక నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ 50 శాతంపైగా చేశారని, మిగిలిన శాతాన్ని కూడా సకాలంలో పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. గతంలో కేవలం మన రాష్ట్రానికే పరిమితమైన ఈ పొదుపు రుణాల వివరాలు ప్రస్తుతం యావత్ భారతదేశానికి అనుసంధానం చేసేలా ఈ లోకోస్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్‌లో పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేస్తే అనంతరం కేంద్రం నుంచి నిధులు విడుదల చేసేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సీసీలు, వీవోఏలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సాధ్యమైనంత త్వరలో ఈ లోకోస్ యాప్‌లో పూర్తిచేసేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా ఏపీఎం సుబ్బరాజు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షుడు సీహెచ్ రమ్య, కార్యదర్శి బి. యామిని, కోశాధికారి జి. ప్రియాంక, సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, శోభ, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈవో పీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం మోడేగుంట గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు పారిశుధ్యం విషయంలో తడి చెత్త, పొడి చెత్త విషయంలో వేరువేరుగా చేసి వాటిని మీ దగ్గరకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు విడివిడిగా అందజేయాలన్నారు. వీటి ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేసి ఆ ఎరువులను రైతులు కొనుగోలు చేసేలా పంచాయతీలు దృష్టి పెట్టా లన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమలత , పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు ఉన్నారు.

## నూతన సాంకేతిక అంశాలపై మరింత అవగాహన అవసరం




**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న నూతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా వాటి పట్ల పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ విద్యార్థులు మరింత అవగాహన చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ శిక్షణా తరగతులు మొదటి దశ పూర్తి కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, ఆశా సొసైటీ, ఎన్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో గత 90 రోజులుగా ఈ శిక్షణా కార్యక్రమాలను తృతీయ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి కల్పనలో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. బాబు, కళాశాల ప్లేస్‌మెంట్ డైరెక్టర్ వై. దినకర్, తదితరులు ఉన్నారు.

## ట్రస్టు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం



**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమి ద్వారా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ప్రహరీ గోడ, కాలువపై రోడ్డు , తదితర పనులను ఎడ్యుకేషనల్ అకాడమి ద్వారా ఛైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జున రెడ్డి పర్య వేక్షణలో వేగవంతంగా కొనసాగుతున్నాయి. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో మరో 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న టాయిలెట్ పనుల స్థల పరి శీలన కార్యక్రమాన్ని మంగళవారం పంచాయతీరాజ్ డీఈ మోహన్‌రావు, ఎంపీడీవో శ్రీహరిరెడ్డిలు పరిశీలన చేశారు. ఏ ప్రాంతంలో వీటి నిర్మాణం చేపడితే విద్యార్థులకు అనువుగా ఉంటుందో ఆ ప్రాంతాన్ని ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. పాఠశాల తిరిగి పున:ప్రారంభం అయ్యే లోగా ఈ నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు అకాడమి కార్యదర్శి డాక్టరన పచ్చిపాల మల్లికార్జునరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రూస్సీ రాణిలు ఉన్నారు.

## కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం



**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భక్త బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న హనుమాన్ చాలీసా పారాయణం నిరాటంకంగా కొనసాగుతుంది. రానున్న హనుమజ్జయంతి వరకు ఈ హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగుతుందని నిర్వాహకులు వెంకటేశ్వర్లురెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపిటిసిలు కూడా ప్రజా ప్రతినిధులే అన్న విషయం గుర్తించండి




**బుచ్చి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎంపిడిఒ శ్రీహరి అభివృద్ధి నివేదిక చదివి వినిపించారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిపైన పలు శాఖాల అధికారులు అభివృద్ధి నివేదిక వినిపించారు.ఈ సందర్భంగా పెనుబల్లి ఎంపిటిసి చేవూరు వినయ్‌నారాయణ మాట్లాడుతు కార్పోరేట్ పాఠశాలలో పేదలకు 25 శాతం ఉచిత విద్యను అమలు చేసేందుకు కృషి చేయాలని ఆయన ఎంఇఒని కోరారు. అలాగే పాఠశాలల బస్సులు అనేకం రోడ్డు ప్రమాదాలకు గురౌతున్నాయని బస్సు ఫిట్నెస్, డ్రైవర్ లైసెన్స్‌లు తప్పకుండా పరిశీలించాలని ఆయన కోరారు.రోడ్లు గుంటల మయంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎంపిడిఒ శ్రీహరి స్పందించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. గ్రామానికి ఏమి చేసుకోలేని తాను, కనీసం ఏ నిధులు మంజూరు అవుతున్నాయో కూడా తెలియడం లేదని ఎంపిటిసిగా సిగ్గుపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులలో తమను కూడా భాగస్వాములు చేస్తే మేము కూడా పని చేసినట్లు ప్రజలు గుర్తిస్తారని ఆయన అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం ఎంపిడిఒ శ్రీహరి మాట్లాడుతు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సభ్యుల సమక్షంలో చర్చిండం జరిగిందన్నారు . భవిష్యత్తులో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తప్ప కుండా ప్రజా ప్రతినిదులను కూడా భాగస్వామ్యం చేస్తామని వెల్లడించారు. ఎంపిఎం శ్రీదర్, వ్యవసాయశాఖాధికారి సురేంద్రరెడ్డి, హౌసింగ్ ఏఇ పెంచలయ్య, ఎంఇఒ ట్రాన్స్‌కో ఏఇ మనోహర్, రూరల్ ఏఇ శ్రీనివాసులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాలీసెట్ పరీక్షకు అన్నివిధాలుగా ఏర్పాట్లు సిద్ధం

**కావలిరూరల్, ఏప్రిల్29 ప్రభాతవార్త** నేడు జరగబోయే పాలీసెట్ పరీక్షలకు అన్ని విధాలుగా ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కావలి, రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, కావలి పాలీసెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్‌ప్రియ మంగళవారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలీసెట్ పరీక్షలకు మొత్తం హాజరయ్యే విద్యార్థులలో 297 మంది కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోను, 299 మంది కావలి, రుద్రకోట గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షరాసే వీలు కల్పించినట్లు తెలియచేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్షాకేంద్రంలోకి ఉదయం 10 గంటల నుండి హాల్‌టికెట్టుతో లోపలికి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షాసమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అని తెలియచేశారు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించరని, కావున అభ్యర్థులందరూ కేటాయించిన సెంటర్‌కు ముందుగా చేరుకుని పాలీసెట్ పరీక్షను నిరాటంకంగా కొనసాగించి దిగ్విజయంగా పూర్తిచేయాలని కోరారు. జిల్లా అధికారులు, కావలి డివిజన్ అధికారుల ఆదేశానుసారం రెవిన్యూ, మున్సిపల్, పోలీసు, ఆర్టీసి, హెల్త్ తదితర శాఖల సమన్వయంతో నేడు పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలియచేశారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజల్లో మరింత అవగాహన అవసరం



**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రస్తుతం సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా ఇమ్యునైజేషన్ ఆధికారి డాక్టర్ ఉమా మహేశ్వరి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో చిన్న పిల్లలకు వ్యాక్సిన్ వేసే సమ యాన్ని ఉదయం 9నుంచి 11 గంటల లోగా పూర్తి చేయాలన్నారు. వ్యాక్సినేషన్ వేసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకుని నూరుశాతం పూర్తి చేసేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్, సీహెచ్‌వో ప్రభావతి, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ ఎస్‌కే ఇలియాజ్, తదితరులు ఉన్నారు.



## న్యాయమైన సమస్యల కోసం ఎన్ఎంయూ నిరసన



**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆర్టీసీ నెల్లూరు జోనల్ వర్క్‌షాప్‌లో మంగళవారం రాష్ట్ర కమిటీ పిలు పు మేరకు ఉద్యోగులు , కార్మికు లు సమస్యలపై నిరసన కార్యక్ర మాలను చేపట్టారు. ఈ సందర్భం గా జోనల్ వర్క్‌షాప్ రాష్ట్ర కార్యదర్శి ఎం. ఎల్లయ్య మాట్లాడుతూ ఇప్పటికే అనేక పర్యాయాలు మేనేజింగ్ డైరెక్టర్‌కు తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు ఇచ్చినా నేటికీ అవి పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తాము నిరసన వ్యక్తం చేస్తున్నా యాజమాన్యంలో మాత్రం ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం , ఆర్టీసీ మేనేజ్‌మెంట్‌లు చర్చలు జరిపి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎస్‌డీ సాజుద్దీన్, డిఎస్ రెడ్డి, కె. సుధాకర్‌రెడ్డి, ఆర్‌వీ భాస్కర్‌రావు, డి దయాకర్, కె రవీంద్ర, కెఎస్‌రావు, రమణ, తదితరులు ఉన్నారు.

## గ్రామ సంఘాల పనితీరుపై మండల సమీక్షలో పరిశీలన




**మనుబోలు ఏప్రిల్ 29 ప్రభా తవార్త :** మండలంలోని వెలుగు కార్యాల యంలో నెవారి సమా వేశాన్ని ఏపిఎం వనజాక్షి అధ్య క్షతన మంగళవారం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా ఏసి మధు పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతు గ్రామాల్లో చిన్న సంఘాలకు ప్రతినెల జరిగే సమావేశాలకు మండల నెలవారి సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా పొదుపురుణాలు రికవిరిపై దృష్టి పెడతామని తెలిపారు. మండలంలో దాదాపు 90 శాతం రికవరీ జరుగుతుందని అన్నారు. అదే విధంగా స్రీనిది రికవిరీపై కూడా దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. పొదుపు సంఘాలలో ఒక్కొక్క గ్రూప్‌కు 15 లక్షల నుండి 20 లక్షల వరకు వారికి జీవనోపాధి కల్పించి వారి వద్ద నుండి నెలవారి రికవరీలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల వారి సమావేశంలో పొదుపు మహి ళలకు సంబంధించిన అన్ని విషయా లను కూడాకులం కుశంగా చర్చించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల ఉ ల్లాస్ నిరక్షరాశులను అక్షరాసులగా చేసేందుకు జిల్లా కలెక్టర్ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఎం వనజాక్షి సిసిలు, వివోఏలు మండల వ్యాప్తంగా పాల్గొన్నారు.